క్లుప్తంగా

రామయ్యను దర్శించుకున్న సినీ నటుడు సుహాస్

భద్రాచలం: భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారిని కలర్‌ఫొటో ఫేం హీరో సుహాస్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రదక్షిణ అనంతరం అంతరాలయంలో మూలమూర్తులకు పూజలు చేశారు. ఉపాలయాలను దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ



వంటశాలను పరిశీలిస్తున్న తహసీల్దార్

దుమ్ముగూడెం: మండలంలోని లక్ష్మీనగరం గ్రామంలోని కే రేగుబల్లి బాలికల ఆశ్రమ పాఠశాలను తహసీల్దార్ అశోక్‌కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాలలోని తరగతి గదులు, వంటశాల, స్టోర్ రూంలను పరిశీలించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూం నిర్వహణపై తగు సూచనలు చేశారు. మంచిగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంఈఓగా ప్రసాద్‌రావు బాధ్యతలు



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

అశ్వారావుపేటరూరల్: అశ్వారావుపేట నూతన ఎంఈవోగా ప్రసాద్‌రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఇన్‌చార్జ్ ఎంఈవోగా పని చేసిన కీసర లక్ష్మీ వద్ద నుంచి బాధ్యతలు స్వీకరించి, విధుల్లో చేరారు. అనంతరం మండలంలోని నారంవారిగూడెం గ్రామంలోగల ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడారు. పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులంతా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, హరినాథ్‌బాబు, అప్పారావు, సీఆర్పీలు పాల్గొన్నారు.

అటవీ ఉద్యోగులపై దాడి సరికాదు

భద్రాచలంటౌన్: ములుగు జిల్లా తాడ్వాయి అటవీ ప్రాంతంలో ఫారెస్టు ఉద్యోగులపై దాడి ఘటనను ప్రతీ ఒక్కరు ఖండించాలని భద్రాచలం టీఎన్జీఓస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు శుక్రవారం ఒక ప్రకనటలో పేర్కొన్నారు. అటవీ ప్రాంతాన్ని కొల్లగొడుతున్న దుండగులను అడ్డుకున్న అధికారులపై దాడి చేశారుని, దాడికి పాల్పడిన వ్యక్తులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కులవ్యవస్థ నిర్మూలనకు పోరాడుదాం



సదస్సులో మాట్లాడుతున్న రంగారెడ్డి

భద్రాచలంటౌన్: కులవ్యవస్థ నిర్మూలనకు పోరాడాలని సీపీఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి అన్నారు. స్థానిక అశోక్ నగర్ కాలనీలో మాస్ లైన్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడుతూ.. కులాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కెచ్చల కల్పన, మునిగేల మహేశ్వరి, కొండ భవాని, ప్రశాంత్, శాంతక్క, కాల్వకుమారి, కృష్ణవేణి, స్వాతి, జయమ్మ, శారద, సత్యవతి, కోటేశ్వరమ్మ, లక్ష్మి, సత్యవతి, షకీరా రేవతి, సుహాసిని, రమ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

దుమ్ముగూడెం: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై దృష్టి పెట్టాలని దీని వలన అంటువ్యాధులకు దూరంగా ఉండొచ్చని ఐటీసీ ప్రతినిధి వెంకట్ సూచించారు. శుక్రవారం మండలంలోని నర్సాపురం గ్రామంలోని సూది రెడ్డి ఆది లక్ష్మమ్మ నాగిరెడ్డి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐటీసీ వాష్ సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛత ఈ సేవ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరిశుభ్రతపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం బెక్కంటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘త్రీఫేజ్’ తిప్పలు



పెదవాగు వరదనీటిలో మునిగి ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్(ఫైల్)

రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న విద్యుత్ అధికారులు

- రెండు నెలలుగా కనెక్షన్ ఇవ్వకుండా నిర్లక్ష్యం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

అశ్వారావుపేటరూరల్: పెదవాగు వరద కారణంగా దెబ్బతిన్న త్రీఫేజ్ విద్యుత్ కనెక్షన్‌లు పునరుద్ధరించడంలో విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కనెక్షన్ ఇవ్వడం కోసం తమ చూట్టు తిప్పుకుంటూ.. బాధిత అన్నదాతలను ముప్పు తిప్పలు పెడుతున్నారు.

వరద ప్రభావంతో నష్టం..

మండలంలోని గుమ్మడవల్లి వద్ద గల పెదవాగు ప్రాజెక్టుకు ఈ ఏడాది జూలై 18న భారీగా వరద పోటెత్తి ప్రధాన ఆనకట్టకు గండ్లు పడి పెదవాగు ఉప్పొంగి ప్రవహించి పొలాలు వరద పాలయ్యాయి. అదే విధంగా పలు గ్రామాల్లో వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం కాగా, కరెంటు స్తంభాలు విరిగిపడ్డాయి. విద్యుత్ వైర్లు తెగిపోగా ఆనాటి నుంచి త్రీఫేజ్ విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వరదలో నీటిలో మునిగి, కిందపడిపోయి ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. దెబ్బతిన్న ట్రాన్స్‌ఫార్మర్లను తిరిగి ఏర్పాటు చేయడంలో, త్రీఫేజ్ కనెక్షన్‌లు పునరుద్ధరించడంలో అధికారులు కాలం వెళ్లదీస్తున్నారు.

కనెక్షన్ ఇవ్వడంలో నిర్లక్ష్యం



రైతు సిద్ధం చేసుకున్న ట్రాన్స్‌ఫార్మర్

వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ లైన్ల మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్లకు కనెక్షన్లు ఇవ్వడంలో రెండు నెలలుగా ఆ శాఖ అధికారులు తాత్సారం చేస్తున్నారు. వరద కారణంగా దెబ్బతిన్న, మరమ్మతులకు గురైన ట్రాన్స్‌ఫార్మర్లను కొంత మంది రైతులు ఒక్కో ట్రాన్స్‌ఫార్మర్‌కు దాదాపు రూ.30 వేల దాకా ఖర్చు పెట్టి సిద్ధం చేసుకోగా, వాటికి త్రీఫేజ్ కనెక్షన్ ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే గుమ్మడవల్లి, కొత్తూరు గ్రామాల పరిధిలోనే 40 మంది రైతులు సిద్ధం చేసుకోగా, వీటికి త్రీఫేజ్ కనెక్షన్‌లు ఇవ్వడం లేదని బాధితులు వాపోతున్నారు. త్రీఫేజ్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో అరకొరగా సాగులో ఉన్న పంటలకు సాగునీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దృష్టికి తీసుకెళ్లితే, స్పందించి తక్షణమే త్రీఫేజ్ కనెక్షన్ ఇవ్వాలని విద్యుత్ శాఖ అధికారులకు చెప్పారని, కానీ అధికారులు పట్టించుకోలేదన్నారు.

కనెక్షన్ ఇవ్వడం లేదు



వరద కారణంగా నా పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ పూర్తిగా దెబ్బతిని స్తంభాలు విరిగిపోయి, వైర్లు తెగిపడ్డాయి. ట్రాన్స్‌ఫార్మర్‌ను స్వంతంగా పెట్టుకోవాలని చెబుతున్నారని, ఇప్పటికే పంటలు వరద పాలై తీవ్రంగా నష్టపోయా. మళ్లీ ట్రాన్స్‌ఫార్మర్, లైన్లు స్వంతంగా ఏర్పాటు చేస్తే రూ.లక్ష వరకు ఖర్చు అవుతోంది. వరి పంటకు సాగునీరు అందడం లేదు.

– చిమడబోయిన వెంకటేశ్వరరావు, రైతు, గుమ్మడవల్లి

స్తంభాలు విరిగిపోయాయి



నాకు పెదవాగు సమీపంలో సుమారు ఎనిమిది ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తున్నా. పెదవాగు వరద కారణంగా త్రీఫేజ్‌కు సంబంధించిన స్తంభాలు విరిగి కింద పడ్డాయి. వరదనీటిలో ట్రాన్స్‌ఫార్మర్ మునిగిపోయి పాడైంది. నెలలు గడుస్తున్న కరెంట్ స్తంభాలు వేయలేదు. ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారు. ఎండలు అధికంగా ఉంటే వరి పొలం ఎండిపోతుంది.

– వజ్రాల పున్నారెడ్డి, రైతు, గుమ్మడవల్లి

వారంలో త్రీఫేజ్ కనెక్షన్లు ఇచ్చేస్తాం

వరదల కారణంగా స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు కొట్టుకుపోయాయి. త్రీఫేజ్ కనెక్షన్లకు సంబంధించిన లైన్ల పునరుద్ధరణ, ట్రాన్స్‌ఫార్మర్ల సమస్య ఉన్న మాట వాస్తవమే. వాటికి సంబంధించిన సామగ్రి అంతా అందుబాటులోకి వచ్చిందని, వారం రోజుల్లో త్రీఫేజ్ కనెక్షన్లు ఇచ్చేస్తాం. ఈ సమస్యపై రైతులు ఆందోళన చెందొద్దు. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తాం.

– సంతోష్, ట్రాన్స్‌కో ఏఈఈ, అశ్వారావుపేట

తాగునీటి సహాయకులకు శిక్షణ



అశ్వారావుపేటరూరల్: బుక్‌లెట్ అందజేస్తున్న ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్



ములకలపల్లిలో..

అశ్వారావుపేటరూరల్: ప్రతీ గ్రామ పంచాయతీకు ఒక్కరు చొప్పున ఎంపిక చేసిన గ్రామ తాగునీటి సహాయకులకు శుక్రవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి, పశుసంవర్థక శాఖ ఏడీఏ డాక్టర్ ప్రదీప్ కుమార్ ప్రారంభించగా, అనంతరం సహాయకులకు తొలి రోజు నీటి నాణ్యతపై శిక్షణ ఇచ్చారు. అనంతరం సిబ్బందికి శిక్షణకు సంబంధించిన బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఎంపీఓ సోయం ప్రసాద్‌రావు, మిషన్ భగీరథ(ఇంట్రా) డీఈఈ సలీమ్, ఏఈ లక్ష్మీ పాల్గొన్నారు.

ములకలపల్లి: తాగునీటిని పొదుపుగా వినియోగించాలని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మదేవ్ సూచించారు. పంచాయతీ తాగునీటి సహాయకుల శిక్షణలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తహసీల్దార్ గుడ్ల పుల్లారావు, ఎంపీఓ లక్ష్మయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్ పాల్గొన్నారు.

కుట్రపూరితంగా ఈడీ దాడులు

అశ్వాపురం: బీజేపీ చేస్తున్న కుట్రలో భాగంగానే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇంటిపై ఈడీ దాడులు చేస్తున్నారని డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన అశ్వాపురంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నాయకులను భయపెట్టడానికి వారి మానసిక స్థైర్యాన్ని దెబ్బకొట్టడానికి చేస్తున్న కుట్ర అన్నారు.

సీఎస్ఐ ఆవిర్భావ దినోత్సవం

చర్ల: దక్షిణ భారత సంఘం (సీఎస్ఐ) ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం చర్ల మండలంలోని పలు గ్రామాల సీఎస్ఐ చర్చిలలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎస్ఐ జెండాను ఆవిష్కరించి, కుక్‌లను కట్ చేసి, స్వీట్లు పంచారు.


గ్రామాల్లో దోమలమందు పిచికారీ



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మణుగూరు రూరల్: సీజనల్ వ్యాధుల నివారణ ముందస్తు చర్యల్లో భాగంగా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వలస ఆదివాసీ గిరిజన గ్రామాలైన బుడుగుల, ఖమ్మంతోగు, బుగ్గలలో ఇంటింటికి దోమల మందును పిచికారీ చేశారు. అనంతరం బుగ్గ గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి వైద్యాధికారి శివకుమార్ పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, సూపర్‌వైజర్ అనసూర్య, వైద్య సిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, సుజాత, కౌసల్య, ప్రియ, భారతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నగదు అందజేస్తున్న ట్రస్ట్ ప్రతినిధులు

బూర్గంపాడు: సోంపల్లి గ్రామానికి చెందిన మేడిజర్ల సీత క్యాన్సర్‌తో బాధపడుతుండగా ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.8 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి, చింతా అంకిరెడ్డి, ఆవుల నాగార్జున, రాంగోపాల్‌రెడ్డి, సంకా నరేష్, బాల నారాయణరెడ్డి, బర్ల ప్రభాకర్, పొందు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రెగ్యులర్ నియామకాలు చేపట్టాలి



మాట్లాడుతున్న శేషు

మణుగూరు రూరల్: డీఎస్సీ–2008లో ఎంపికై న అభ్యర్థులకు కాంట్రాక్ట్ పద్ధతిలో కాకుండా రెగ్యులర్ పద్ధతిలో నియామకాలు చేపట్టాలని డీఎస్సీ 2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేగళ్ల శేషు కోరారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డీఎస్సీ–2008 ఎంపిక అభ్యర్థులకు కాంట్రాక్ట్ పద్ధతిలో బేసిక్ పే, డీఏలు చెల్లిస్తామనడం అన్యాయమన్నారు. క్యాబినెట్ సబ్‌కమిటీ, హైకోర్ట్, సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పును అనుసరించి జరిగిన నష్టాన్ని పరిగణలోకి తీసుకుని రెగ్యులర్ పోస్టులో నియమించాలన్నారు.

ఘనంగా పర్యాటక దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నరేందర్

చర్ల: ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ నరేందర్ మాట్లాడారు. పర్యాటక రంగంపై ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపాలన్నారు. ఈ సందర్భంగా పర్యాటకం, శాంతికాముకం అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశస్త్ యాప్‌పై అవగాహన ఉండాలి



అన్నపురెడ్డిపల్లి: యాప్ పై శిక్షణ



మణుగూరు రూరల్: మాట్లాడుతున్న స్వర్ణజ్యోతి

అన్నపురెడ్డిపల్లి: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోధన చేసేందుకు గానూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ప్రశస్త్ యాప్‌పై ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని ఎర్రగుంట జెడ్పీ పాఠశాలలో ఎంఈఓ ఆనంద్ ప్రారంభించారు. యాప్‌పై ప్రతీ ఉపాధ్యాయుడికి అవగాహన ఉండాలన్నారు. అనంతరం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఆనంద్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వరరావు, భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: మండల కేంద్రంలోని మణుగూరు జెడ్పీ కో ఎడ్యుకేషన్ పాఠశాలలో దివ్యాంగ పిల్లలను గుర్తించేందుకు రూపొందించిన ప్రశస్త్ యాప్‌పై ఉపాధ్యాయులకు మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ స్వర్ణజ్యోతి మాట్లాడుతూ... విద్యార్థులకు మెరుగైన విద్యాప్రమాణాలను అందించాలని సూచించారు. హెచ్‌ఎం జి.నాగశ్రీ, ప్రత్యేక విషయ నిపుణులు నాగశ్రీ, వీరు శ్యాం నాయక్, క్లస్టర్ రీసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని భవిత ప్రత్యేక పాఠశాలను ఎంఈఓ స్వర్ణజ్యోతి సందర్శించగా దివ్యాంగ పిల్లలు ఘనంగా సన్మానించారు. ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ నాగశ్రీ, వీరు శ్యామ్ నాయక్, కేర్ గివర్, సుజాత, దివ్యాంగ పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వాన్ని సహించేది లేదు



ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గుండాల: మండలంలోని ఉపాధ్యాయులు ప్రతీరోజు విధిగా పాఠశాలకు హాజరుకావాలని ఎంఈఓ శాంతారావు అన్నారు. మర్కోడ్ కాంప్లెక్స్ సమావేశం ఎంపీపీఎస్ లొద్దిగూడెం పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం బాబులాల్, ఎల్ఎఫ్ఎల్ హెచ్‌ఎం రామకృష్ణ, రాందాస్, కాంప్లెక్స్ సెక్రటరీ హరినాథ్, ఎంపీపీఎస్ జాకారం హెచ్‌ఎం షేక్.మహమూద్ పాషా ఆధ్వర్యంలో ఎంఈఓను సన్మానించారు. నాగు, భోజ్యా, శంకర్, సమ్మక్క, నరేష్, సత్యనారాయణ, మోహన్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సున్నంబట్టి వాసులకు పునరావాసం కల్పించాలి



దుమ్ముగూడెం: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



బూర్గంపాడు: సారపాకలో..

దుమ్ముగూడెం: మండలంలోని గోదావరి వరద ముంపు గ్రామమైన సున్నం బట్టి గ్రామస్తులకు పునరావాసం కల్పించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మీడియం బాబురావు, మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం సున్నంబట్టి గ్రామ శాఖ 8వ మహాసభ సీతారాం ఏచూరినగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతీ ఏడాది వరదలకు గ్రామ ప్రజలు అనేక విధాలుగా నష్టపోతున్నారన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న ప్యాకేజీ వారికి ఏమాత్రం సరిపోదని అన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, శ్రీను బాబు, వెంకట నర్సయ్య, నలగొర్ల ప్రభాకర్, రాంబాబు, సతీష్, వెంకట్రావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీల అమలుకు ఉద్యమించాలి

బూర్గంపాడు: ఎన్నికల హామీలను అమలు చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమించాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సారపాక సుందరయ్యనగర్‌లో శుక్రవారం జరిగిన శాఖ మహాసభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా సారపాక, సుందరయ్యనగర్ శాఖల కార్యదర్శులుగా ఎస్కే అబీదా, కనకం వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. ఎస్‌కె.జానిమియా, పాపినేని సరోజిని, కౌలురి నాగమణి, దుద్దుకూరి పుష్ప, మీనా, వెంకమ్మ, చందర్‌రావు, గోపాలరావు, హుస్సేన్, ఏడుకొండలు ఉన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులతో విద్యార్థులు, గ్రామస్తులు

కరకగూడెం: మండల పరిధిలోని కొమరంవారి గుంపు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వేరే పాఠశాలలకు వెళ్తున్న, వచ్చిన ఉపాధ్యాయులను శుక్రవారం పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ స్ఫూర్తి మరువలేనిది



బూర్గంపాడు: కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధికారులు, సిబ్బంది



భద్రాచలంటౌన్: నివాళులర్పిస్తున్న టీఎన్జీఓస్ నాయకులు

బూర్గంపాడు: తెలంగాణ ఏర్పాటుకు కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆయన ఇచ్చిన ఉద్యమ స్ఫూర్తి మరవలేనిదని పలువురు నాయకులు, అధికారులు అన్నారు. స్వాతంత్య్ర సమరయోధుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ జమలారెడ్డి, సూపరింటెండెంట్ రవీంద్రబాబు, రఘుకుమార్, మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని టీఎన్జీఓస్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ చిత్రపటానికి టీఎన్జీఓస్ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గగ్గురి బాలకృష్ణ, పడిన నరసింహారావు, అపర్ణ, గాంధీ, లింగమూర్తి, అంజిబాబు, హరిబాబు, కందిరాజు తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్: మండలంలోని జెడ్పీ హైస్కూల్ వద్ద ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ కాంస్య విగ్రహానికి తహసీల్దార్ రాఘవరెడ్డి, సీఐ సోమ సతీష్, ఎంపీడీఓ తెళ్లూరి శ్రీనివాసరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమ్మయ్య, మెరుగు రవీందర్, గాండ్ల సురేశ్, కూచిపూడిబాబు, పాతూరి వెంకన్న ఉన్నారు.

సింగరేణి ఆధ్వర్యంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని ఏరియా జీఎం దుర్గం రాంచందర్ అన్నారు. జీఎం కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారులు శ్యాంసుందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, వెంకటరామారావు, రమేశ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో....

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కుర్రి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుంట లక్ష్మణ్, ముద్దంగుల కృష్ణ, సకిని బాబురావు, నూకారపు రమేశ్, లక్ష్మణరావు, రాజారావు, వడ్లూరి రాంబాబు పాల్గొన్నారు.

ములకలపల్లి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి ఎంపీఓ లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరప్రసాద్, జీపీ కార్యదర్శి రవి స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

దమ్మపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ చిత్రపటానికి ఎంపీడీఓ రవీందర్ రెడ్డి, సిబ్బంది నివాళులర్పించారు. ఎంపీఓ రామారావు తదితరులు పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: స్థానిక తహసీల్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి తహసీల్దార్ అశోక్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్‌ఐలు కల్లూరి వెంకటేశ్వరావు, నరసింహారావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ నాగప్రసాద్, ఆర్‌ఐలు షేక్ హుస్సేన్, కృష్ణ ప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మణుగూరు టౌన్: నివాళులర్పిస్తున్న సీఐ, తహసీల్దార్ తదితరులు



ములకలపల్లిలో..



దమ్మపేటలో..



దుమ్ముగూడెంలో..



కరకగూడెంలో..